పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన వైసిపి





**విశాఖపట్నం, పెన్ పవర్, ఆగస్టు 4 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు యూరియా కొరత మరియు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా రైతాంగం తరపున సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్కి జిల్లా అధ్యక్షులు కేకే రాజు శాసన మండలి సభ్యులు, జిల్లా మహిళా అధ్యక్షులు,కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేసిన కార్యక్రమంలో విశాఖ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి






- 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు
- ఈకెవైసి ప్రక్రియ వేగవంతం చేయాలి
- పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగష్టు 04:** అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి,ఆగష్టు 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయని పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖామాత్యులు మాట్లాడుతూ జిల్లా లో క్షేత్ర స్థాయిలో వాస్తావ పరిస్థితులు పరిసిలించడానికి, రేషన్ సరఫరా జరుతున్న పనితీరు పరిసిలించడానికి ఈ రోజు అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు. వయో వృద్దులకు ఇంటికే నిత్యావసర సరుకులు అందిసచడం జరుగుతుందన్నారు.ఎఫ్ పి షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చని,ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు.ఆగష్టు 25వ తేదీ నుండి (స్మార్ట్) కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా 1,46,00000 అందజేయడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పౌరసరఫరాల శాఖ నుంచి అనేక సంస్కరణలు, కొత్త విధానం ప్రజలకు మరింత మేలైన సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నమన్నారు. భారతదేశం లోనే 96.4 శాతం ఈకెవైసి పూర్తి చేస్కుని ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. 1400 టవర్స్ నిర్మాణం అందుబాటులో ఉన్నాయని, ఇంకా కొన్ని టవర్స్ త్వరలోనే రానున్నాయని అన్నారు. దీపం పథకం గ్యాస్ డెలివరీ విషయం లో ఎటువంటి అవకతవకలు జరగకూడదన్నారు.ప్రతి లబ్దిదారుణి కి రూ. 851లకు మూడు సైలిండ్రేస్ డెలివరీ జరగాల్సిందే అన్నారు. గిరిజనులు కష్టపడి సృష్టిస్తున్న గిరిజన సంపదను 29 వేల ఎఫ్ పి షాపుల్లో అందుబాటులోకి తేవడం జరుగుతుంది అన్నారు. రాబోయే రోజులలలో మరింత మెరుగైన సేవలు నాణ్యమైన సరుకులు ఇవ్వడానికి చెర్యలు చేపడతామన్నారు. మంచి సంస్కహరణలు తీసుకురావడం జరిగిందని, మేలురకమైన బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. సంతల వద్దకు వెళ్లి అక్కడ దీపం పథకం, నిత్యావసర సరుకులు ఎలా అందుతున్నాయి అన్న అంశాలపై ఆరాతియాలన్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ జిల్లాలో మండలాల వారీగా చౌక ధర దుకాణాలు, ఆన్లైన్, డోర్ టు డోర్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి వివరాలు వివరించారు. అలాగే ఈకెవైసి స్టేటస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పౌర సరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ పలు సూచనలు అందజేశారు. పౌర సరపరాల కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ ఎల్ పిజికి కూడా ఈకెవైసి తప్పక చేయించాలని,ఈకెవైసి చేస్తేనే లబ్దిదారులు పెరుగుతారన్నారు. జిల్లాలో నేటికీ 25 శాతం మాత్రమే ఈకెవైసి జరిగిందని ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జి.సి.సి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారీ,పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ సాహిత్, వర్చ్యువల్ ద్వారా రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భారత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఝాన్సీ రామ్, జిల్లా విద్య శాఖాధికారి పి.బ్రహ్మాజీ సంబంధిత శాఖాధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, సివిస్డిటి లు పౌరసరపరాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుప డాలని
## అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**
**వివిధ సమస్యలపై 304 వినతులు సమర్పించిన ప్రజలు**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 04** :ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవస రమైతే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నాణ్యమైన రీతిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి లేదా సిబ్బంది తప్పని సరిగా ఫోన్ ద్వారా సంప్రదిం చాలని, సమస్య పూర్వాపరాలను తెలుసుకొని సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని సూచించారు. రీ ఓపెన్ అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తగిన విధంగా ఎండార్స్మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. ఆశాజనక ఫలితాలు రాని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జేసీ మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్ లతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై 304 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 80, జీవీఎంసీ 66, పోలీస్ శాఖవి 22 ఉండగా, మరొక 136 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పీజీఆర్ఎస్ పై సమీక్ష చేశారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఎన్నింటికి పరిష్కారం తీసుకున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుప డాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్దేశించారు. క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవా నీ శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్**

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 4:**నేడు ఎక్కువగా జరుగుతున్న సైబర్ క్రైమ్ జాబ్ ఫ్రాడ్ వంటి మోసాలు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ సూచించారు సోమవారం. మండలంలోని నెల్లిపూడిలో ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జాబ్ ఫ్రాడ్ వంటి మోసాలకు గురైనట్లయితే వెంటనే బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రాణం చాలా విలువైనదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు స్పీడ్ గా నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని హెల్మెట్ లేకుండా వాహనలు నడప వద్దన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ ప్రతి మహిళ సెల్ఫోన్లోను ఉండాలన్నారు. అత్యవసర సమయంలో ఎస్ఓఎస్ బటన్ క్లిక్ చేయాలని తద్వారా రక్షణ పొందవచ్చన్నారు. సైబర్ క్రైమ్ కు గురైనట్లయితే వెంటనే 19 32 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి సారా వంటి మత్తు పదార్థాల వాడకం కు యువత దూరంగా ఉండాలన్నారు. గంజాయి రవాణా తో యువత చెడు మార్గం వైపు వెళు న్నారని ఇది మంచి పద్ధతి కాదని గంజాయి రవాణా సంబంధించి ఈగల్ టీం 1972 కు సమాచార అందించాలన్నారు .రవాణా శాఖ ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేస్తామనన్నారు. అనంతరం గ్రామంలో సమస్యలను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి, ఎస్సై వెంకటేష్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చింతపల్లి అసెంబ్లీ నియోజవర్గం మారాలి



- శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ
- గతంలో ఉన్న చింతపల్లి అసెంబ్లీ నియోజవర్గం
- చింతపల్లి జికెవీధికొయ్యూరు ప్రాంత అల్లూరి ఉద్యమ వారసులు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 4 :-** చింతపల్లి అసెంబ్లీనియోజకవర్గం ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న చింతపల్లి పాలకుల అధికారుల ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోకఇంకావెనుకబాటు తనంతోనేకొట్టిమిట్టాడుతుంది చింతపల్లి కేంద్రంగా నెలకొల్ప బడే సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ బలమైన నాయకత్వ లేమి వలన పాడేరు లో నెలకొల్పారు ఫలితంగా పాడేరు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో చింతపల్లి నియోజకవర్గం కనుమరుగై పోయింది మూడు దఫాలుగా వలస నాయకుల ప్రాతినిధ్యం పొందుతూ మన ప్రాంత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోలేకపోతున్నాం ఇటీవల జిల్లా పునర్విభజన లో అల్లూరి జిల్లా కేంద్రంగా అన్ని విధాలుగా అర్హత ఉన్నా చింతపల్లి కాదని పాడేరు తన్నుకు పోయింది అదే జిల్లా కేంద్రం చింతపల్లి లో ఉండి ఉంటే మెడికల్ కాలేజీ కూడా చింతపల్లి లోనే ఉండేది 2029 నియోజకవర్గాలపునర్విభజనలో చింతపల్లి నియోజకవర్గం పునరుద్ధరించబడుతుంది అని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రాంతప్రజలకునిరాశేమిగిలిందికావున ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక వర్తక నాయకులకు వివిధ రాజకీయ పక్షాల నాయకులకు ఏకతాటిపై తీసుకొచ్చి చింతపల్లి నియోజకవర్గ పునరుద్ధరణకై ఐక్య పోరాటం చేసే తరుణం ఆసన్నమైందని తొలి అడుగుగా న నుండి ఎంపీడీవో ఆఫీస్ నుండి పాత బస్టాండ్ వరకు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టినారు మీ అందరి సహకారంతో అఖిల భారత గిరిజన ఉద్యోగులసంఘం సంకల్పించింది

మూడు మండలాల ఈ ప్రాంత ప్రజలు పాల్గొని మన నిరసన జ్వాల పార్లమెంటుకు తాకేలాగా తెలియజేయాలని ఈ కార్యక్రమంలో, అఖిలపక్ష పార్టీ మండలనాయకులు, ఉద్యోగ సంఘాలు, కార్మికులు పాల్గొన్నారు

## సెల్ ఫోన్ లను రోడ్డుపై ఉంచి నిరసన తెలిపిన అంగన్వాడీలు.

**నో ఫోన్ నో వర్క్ ఆన్ లైన్ సేవలు బహిష్కరించిన అంగన్వాడీలు.**

**లబ్ధి దారుల సౌకర్యార్థం ఆఫ్ లైన్ పద్దతి లో రేషన్ అందిస్తామన్నా అంగన్వాడీలు.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 4** :రేపటి నుండి అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి లో నో ఫోన్ నో వర్క్ విధానాన్ని పాటిస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ( ఏఐటీయూసీ) ఎం.వెంకట లక్ష్మీ అన్నారు.ఈమేరకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోషణ ట్రాకర్ యాప్, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి బాల సంజీవిని యాప్ లతో పని భారం పెరగడంతో పాటుగా అదనంగా ఆరోగ్య శాఖ కు చెందిన ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథ కం ద్వారా ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్ లు చేయ వలసిన గర్భిణీ బాలింతల నమోదు ప్రక్రియ సైతం తమకే అప్పగించడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్న సమయంలో అదనంగా యాప్ లను జోడించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క ఆన్ లైన్ విధానంతో సర్వర్ పని చేయకపోవడం, సెల్ ఫోన్ లు మొరాయించడంతో లబ్ధి దారులు అంగన్వాడీ కేంద్రాల చుట్టూ తిరుగుతూ తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మరో పక్క కిశోర్ వికాస్, మిషన్ వాత్సల్య, సఖి గ్రూప్ లు గా ఏర్పాటు చేసి అందులో స్థానిక నాయకులను, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసిప్రతి మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం సమావే శం నిర్వహించాలని అధికారులు ఒత్తిడి తెస్తు న్నారని అంగన్వాడీ లు వాపోతున్నారు. దీంతో తాము ప్రీ స్కూల్ పై దృష్టి సారించలేకపో తున్నామని అంటున్నారు.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి శ్యామలాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతు న్న ప్రతి కార్యక్రమాలకు సంబంధించి బ్యానర్ లు ఇతరితర ఖర్చులు తామే భరిస్తున్నామని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేతనాలకు సంబంధించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టిన సమయంలో టీడీపీ నాయకుడు ఇప్పటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ తాము అధికారం లోకి రాగానే రోజుల వ్యవధిలో పని భారం తగ్గించి వేతనాలు పెంచు తామని హామీ ఇచ్చారని అయితే ఏడాదిన్నర అయిన అంగన్వాడీ లను పూర్తిగా విస్మరిం చారని అన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమై న డిమాండ్ లు పరిష్కరించి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోషణ ట్రాకర్ యాప్, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి బాల సంజీవిని యాప్ లను ఒకటిగా చేయడంతో పాటుగా తమకు పని భారం తగ్గించే విధంగా ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా రూపొందించిన యాప్ ను తిరిగి ఆరోగ్య శాఖ అధికారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ప్రభుత్వం తీరు మారకపోతే అంగన్వాడీ లు ఒకటై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

అనంతరం అర్బన్ సిడిపిఓ నీలిమ కు తమ సెల్ ఫోన్ లను అప్పగించే ప్రయతం చేసిన అంగన్వాడీ లకు సెల్ ఫోన్ లను స్వాధీనం చేయడం వలన డేటా పోయే ప్రమాదముందని త్వరలో అంగన్వాడీ లకు ఐదు జీబి నెట్ వర్క్ తో కూడిన సెల్ ఫోన్ లు అందజేయడం జరుగు తుందని అంగన్వాడీ లకు సర్ది చెప్పడంతో సిడిపిఓ కి వినతి పత్రం అందజేసే వెను తిరి గారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. గౌరవ అధ్యక్షులు పడాల రమణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి నాయకుల. పి కృపారాణి. ఏ నూక రత్నం. అన్నపూర్ణ. దేవి . సుబ్బలక్ష్మి. సుజాత.పాప వేణి. పద్మ. రమా తదితరులు పాల్గొన్నారు

# బాబు మోసాన్ని విప్పి చెప్పే సమయం వచ్చేసింది





- జీకే వీధిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం
- ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు శాసన సభ్యులు, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యోపన్యాసం చేశారు. కార్యక్రమానికి ముందుగా మండల కేంద్రంలో గల మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసపు వాగ్దానాలుగా మారాయి. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి, అదనంగా 140 పైగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రజలకు ఎలాంటి లాభం కలిగించలేదు," అని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గడపకు వెళ్లి తెలియజేయాలని నాయకులను ఆయన కోరారు. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి జగనన్న ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగనన్న ప్రజల్లోకి ఎక్కడ వెళ్ళినా లక్షలాది మంది అనుసరిస్తున్న పరిస్థితి చూసి కూటమి ప్రభుత్వం భయంతో వైఎస్సార్సీపీ నాయకులపై దాడులు, తప్పుడు కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు. వైఎస్సార్సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, వైస్ ఎంపీపీ లోతా దేవుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, కొయ్యూరు మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు, సర్పంచుల పోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ మచ్చేల మత్యరాజు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు వసుపరి తిమోతి, రైతు విభాగం అధ్యక్షుడు కంకిపాటి రామారావు, మండల ఉపాధ్యక్షులు వంతాల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, కార్యదర్శులు వంతాల చంటిబాబు, సీనియర్ నాయకులు జోగిరాజు, వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## "కొయ్యూరు" లో గ్యాస్ గోడౌన్ నిర్మించండి...!

- పౌర సరఫరా శాఖ మంత్రి కి కొయ్యూరు జనసేన పార్టీ నాయకులు అభ్యర్థన...!



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4 :** కొయ్యూరులో గ్యాస్ గోడౌన్ నిర్మించి మండల వాసులకు గ్యాస్ సౌకర్యం కల్పించాలనిపౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కు కొయ్యూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ అభ్యర్థించారు. పాడేరు పర్యటనలో భాగంగ సోమవారం కొయ్యూరు మండల జనసేన పార్టీ తరపు నుండి కొయ్యూరు మండల ప్రెసిడెంట్ గూడెం లక్ష్మారావు గ్యాస్ గోడౌన్ కోసం వినతినిచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి మండల సమస్యలు వివరిస్తూ... కొయ్యూరు మండలం 33 పంచాయతీలు గల అతిపెద్ద మండలంలో గ్యాస్ గోడౌన్ లేనందున చింతపల్లి నుండి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కొయ్యూరు రావడానికి ఇంచుమించు 60 కిలోమీటర్లు దూరం ఉండడం వల్ల సుధీర ప్రాంతాన్ని వస్తున్నామని అదనంగా వంద రూపాయలు వసూలు చేస్తా ఉన్నారు.పౌరసరఫరా సరుకులు కోసం కాకరపాడులో నిర్మించిన 25 లక్షల బిల్డింగు నిరుపయోగంగా ఉండడం వల్ల, అక్కడ గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేసినట్లయితే 33 పంచాయతీల్లో ఉన్నటువంటి కొయ్యూరు మండల ప్రజలు ఏ ఇబ్బందులు గురవకుండా, ఏ అదనపు చార్జీలు లేకుండా గ్యాస్ సరఫరా సులువుగా అవుతుందని తెలియజేశారు.

ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన పౌరసరపర శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మోహన్ తప్పకుండా చర్యలు తీసుకొని కొయ్యూరు మండలంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు లక్ష్మణ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి శేషుబాబు ఉపాధ్యక్షులు పొట్టిక రాంప్రసాద్ , వీర మహిళా సిగ్గే సాయి భావన జయంతి, బకులూరు పంచాయతీ జనసేన ప్రెసిడెంట్ కూడా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీ.కోడూరు రాళ్ల క్వారీ రద్దుకై దళిత రైతులు నిరాహార దిక్షలు

- 13వ రోజు మోకాళ్లపై నిరసన



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్టు 04) :**మాకవరపాలెం మండలం జి.కోడూరు రాళ్ళక్వారీ రద్దు చేయాలని 13రోజులుగా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత రైతులు నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టించుకోలేదనే ఆవేదనతో సోమవారం దీక్ష శిభిరం వద్ద మోకాళ్ళపై నిలబడి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ అధికారులకి దళితులన్నా, దళితులు భూములన్నా మరియు దళితులు ప్రాణాలన్నా లెక్కలేదని, మైనింగ్ మాఫియాను కాపాడటమే కోసమే పనిచేస్తున్నారని, ప్రజల సొమ్మును వేలల్లో జీతాలు తీసుకొని ఇలా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అలాగే స్పీకర్ అయ్యన్నపాత్రుడు 13 రోజుల నుంచి నర్సీపట్నం హెడ్ క్వార్టర్లో నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, ఇదే దారిన వస్తున్నారు వెళ్తున్నారు కానీ, కనీసం దళిత రైతులు చేస్తున్న దిక్షా శిభిరం వద్దకు వచ్చి, ఎందుకు చేస్తున్నారని అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజవర్గం చివర చెక్కు పోస్ట్ పెట్టి హడావుడి చేస్తున్నారు. దానివల్ల ఈ నియోజకవర్గ ప్రజలకి ఒకరికి అయినా ఉపయోగం ఉందా అని ప్రశ్నించారు. అదే జి.కోడూరులో రాళ్ల క్వారీ ఆపితే సుమారు 50 కుటుంబాలు బాగుపడతాయి. అంటే ఈ దళితులన్నా, పేదలన్నా ఈ స్పీకర్ అయ్యన్నకు ఎంత అభిమానమో, ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్ధమవుతుందన్నారు. దళిత, పేదల ఓట్లు కావాలి కానీ వారి సమస్యలు కానీ, బీసీ రైతులు సమస్యలు కానీ మీకు అవసరం లేదా? మీకు ఎన్నికల సమయంలో ఓట్లు కావాలి, కానీ ఇప్పుడు మాత్రం మైనింగ్ చేస్తున్నా వాళ్ళకి కాపాడ్డానికి ఉన్నారా అని ప్రశ్నించారు. అలాగే జి.కోడూరు క్వారీ రద్దుకు దిక్ష చేస్తున్న దళిత రైతులకు మద్దతుగా ఐద్వా నాయకురాలు ఎల్ గౌరీ, సూర్య ప్రభ మద్దతు తెలియజేశారు. మరియు ఆదివాసి హక్కుల సంఘం నాయకులు జనార్ధన్ మద్దతు తెలుపుతూ, క్వారీ రద్దు చేసే వరకు వదిలేదే లేదని, ఇక్కడ ఆర్డీవోని గాని, అయ్యన్నను గాని ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టడం జరగదని, భవిష్యత్తులో ఈ రైతులతో కలిసి మేమందరం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్ల చంటి, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, బాధిత రైతుల నాయకులు అప్పారావు, లోవరాజు, కళ్యాణం, పెంటయ్య, మారిసు, నాగభూషణం పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు, వృద్దులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పనకు మేయర్ వినతి



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 04:**పారిశ్రామిక ప్రాంతం ఆటోనగర్ నుండి షీలానగర్ హైవే వరకు రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్లు నిధులు కేటాయించామని విశాఖపట్నం మేయర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు గుండా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ రోడ్డును పూర్తిగా వెడల్పు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతున్నామని, రాబోయే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని మేయర్ పీలా శ్రీనివాస్ ని కెజిఆర్ కోరారు.

## అంగరంగ వైభవంగా ఎస్. జి. టాక్స్ తెలుగు మీడియా యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సం.

రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు.





**పరవాడ(పెన్ పవర్) ఆగస్టు 4:** జగనన్న కాలనీలో ఎస్.జి. టాక్స్ తెలుగు మీడియా యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి యూట్యూబ్ ఛానల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు బండారును వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు సీఈవో చైర్మన్ పైల శ్రీను, మేనేజింగ్ డైరెక్టర్ బండారు సోమనాయుడు బండారుకు పుష్పగుచ్ఛం అందజేసి, సాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఇంటర్వ్యూ క్యాబిన్లో బండారుతో ఛానల్ సీఈఓ శ్రీను కొంతసేపు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ పరవాడ ప్రాంతంలో స్థానికంగా యూట్యూబ్ ఛానల్ స్టూడియోను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో యూట్యూబ్ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా ధారణ పొందాలని, సరికొత్త ఆలోచనలతో ఎపిసోడ్లు ప్రసారం చేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా ఉంటూ మంచి విషయాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. నూతనంగా ఛానల్ ప్రారంభించిన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారుతో పాటు పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాదు, జడ్పిటిసి పైల సన్యాసిరాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ మండల అధ్యక్షులు పైల జగన్నాథరావు, తానం టిడిపి సీనియర్ నాయకులు కన్నూరు వెంకటరమణ, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్లా కనకారావు, ఉమ్మడి రూరల్ విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు రావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, బిజెపి నాయకులు కుంద్రపు సోము నాయుడు, వెన్నెల పాలెం పి బోనంగి వెన్నెల నరసింహారావు, రాము, టీడీపి గ్రామ అధ్యక్షులు భోజంకి నాయుడు, గొంప మారునాయుడు, అభి, వైసిపి నాయకులు భూపతి సన్యాసిరావు, పైల నవత అప్పలనాయుడు తదితరులు పాల్గున్నారు.





## రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు :పల్లా



**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 04:**జీవీఎంసీ 76 వార్డు గోపాల రెడ్డి నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణం కొరకు సుమారు రూ. 2 కోట్లు తో అభివృద్ధి పనులు కు శంకు స్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని శంకు స్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వార్డుల లో ఉన్న ప్రధాన గెడ్డలు అన్ని రిటర్నింగ్ వాల్ తో నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు. వీటి వలన వర్షా కాలంలో ముంపు సమస్య తప్పుతుందని డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో చాలా వరకు అన్ని లోతట్టు ప్రాంతాలు అని ఈ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడం వలన ముంపు ప్రాంతాలు అన్నిటికీ చాలా వరకు మేలు జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, వార్డు అధ్యక్షుడు జిత్తుక రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు, జీలకర రమణ, నాగ రాజు, గెడ్డం, రమణ, సురేష్, కె.నాగు, రాము నాయుడు, శివ, సోములు, కుమార్, మూర్తి, కృష్ణ, మురళి, లక్ష్మీ కూటమి నాయకులు కార్య కర్తలు మహిళలు యువకులు తది తరులు పాల్గొన్నారు.

## సంకడ పంచాయతీ సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి

సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు



**గూడెం కొత్తవీధి,ఆగస్టు 4:** గూడెం కొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం పాడేరు ప్రాంతంలో జరిగిన "స్పందన" కార్యక్రమంలో ఈ వినతిపత్రాన్ని అందించినట్టు జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంకాడ కొత్తూరు నుండి గోవాడ వరకు, వసువాడ నుండి బచ్చులగొంది వరకు ఉన్న రహదారులు పూర్తి కాకపోవడంతో గిరిజనులు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంచాయతీలో మినీ డిపో ఏర్పాటు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందించాలనీ కోరారు. ఇంకా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో చేపట్టిన పనులకు సంబంధించి కొంతమంది లబ్ధిదారులకు బిల్లులు ఇప్పటికీ అందలేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని మంత్రిని వినతిలో కోరినట్టు ఈశ్వర్ రావు వివరించారు.

## పండ్ల మొక్కలతో అధిక లాభాలు సాధ్యం...!

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రతినిధులు



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4 :** పండ్ల మొక్కలతో అధిక లాభాలు సాధ్యం అవుతాయని మండల ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మండలంలోని డౌనూరు, పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలను కొయ్యూరు మండల ప్రజా ప్రతినిధులు పండ్ల మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... పండ్ల తోటలతో అధిక లాభాలు సాధించవచ్చునని ఈ పండ్ల మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని, టిడిపి మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి,
కూటమి ప్రభుత్వంలో రైతులకు లబ్ధి పొందేలాగా జామ. మామిడి కొబ్బరి. సపోటా. సీత ఫలము మొక్కలను రైతులకు అందించారు. ఈ మొక్కల సంరక్షణకు ఉపాధి హామీ ద్వారా డబ్బులు ఇస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో
గ్రామ కమిటీ అధ్యక్షురాలు గోలి దేవి,
సీనియర్ నాయకులు రిమల జగన్, గ్రామస్తులు రైతులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్లను తక్షణమే నిలిపివేయాలి

- వామపక్షాల డిమాండ్




**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 04) :** నర్సీపట్నంలో సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను తక్షణమే నిలిపివేయాలని, ప్రజలపై విద్యుత్ భారాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నర్సీపట్నం ఇండోర్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలియజేసి, పాల్గాట్ సెంటర్ నుంచి అబీద్ సెంటర్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వ్యతిరేకించిన తెలుగుదేశం, అధికారంలోకి వచ్చిన తర్వాత కొనసాగించడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్ రెగ్యులేటర్ కమిటీ అథారిటీ అనుమతితో 12 వేల కోట్లు రూపాయలను అదనంగా భారం మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. ఈ విద్యుత్ బారాలతో భవిష్యత్తులో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. చిన్నపాటి నివాస గృహాలకు, చిరువ్యాపారులకు వేల రూపాయల్లో బిల్లులు స్మార్ట్ మెటల్ బిగించిన తర్వాత వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో రైతులు ఉచిత విద్యుత్తు, చిన్నపాటి పరిశ్రమలకు,ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు సబ్సిడీ విద్యుత్తును పొందుతున్నారు. ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తే ఈ సబ్సిడీ సౌకర్యం ఉండదన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు తో ప్రతి గంటకి రీడింగ్ తీసి, బిల్లు వేస్తారన్నారు. రోజులో అత్యధికంగా వాడిన టైం లో అదనంగా భారాల్లో మోపే అవకాశం ఉందన్నారు. చిన్నపాటి చిల్లర వర్తకులు విద్యాసంస్థలు ఇతర వాణిజ్య సముదాయాల్లో కూడా మనుగడ సాధించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న స్మార్ట్ మేటర్ ఒప్పందాన్ని విరమించుకోకపోతే మరో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమాన్ని కూటమి ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందన్నారు. ప్రజలు ఎక్కడికి అక్కడ స్మార్ట్ మీటర్ బిగించడాన్ని వ్యతిరేకించి, స్మార్ట్ మీటర్ వ్యతిరేక పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఈ.చిరంజీవి, ఎల్ గౌరీ, %ఎజ% సూర్య ప్రభ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, కొత్తూరు, జి.ఫణీంద్ర, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మర్రిబాబులు, ఈ.గంగాభవాని, కె.లక్ష్మి, అంకంరెడ్డి చిన్ని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వరాహ మరియు అసిస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా మొక్కల పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పలు గ్రామాలలో వరాహ మరియు అసిస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పలు ఉద్యానవన మొక్కలను పంపిణీ చేశారు. ప్రధానంగా పండ్ల మొక్కలైన మామిడి, నిమ్మ, కొబ్బరి మరియు ఎర్రచందనం మొక్కలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వరాహ మరియు అసిస్టు టీం సభ్యులు సింబోని వివిఎస్ మూర్తి, మరియు ఎఫ్టిసిఒ పూసర్ల ఝాన్సీ రాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లకవరపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ పాల్గొనగా ఆయన చేతుల మీదుగా రైతులకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన. ఒంటోబు సామ్యూల్ ను పరామర్శించిన నాయకులు.



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 4** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఒంటుబు. సామ్యూల్, ప్రమాదం గాయపడిన విషయం తెలిసిన వెంటనే పరామర్శించిన ధైర్యం చెప్పారు తదుపరి కుటుంబ సభ్యులతో మాట్లాడి. బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో. హుకుంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాంగి. అనిల్ మరియు ఉపాధ్యక్షులు కాకారి వెంకట్రావు మరియు పెదబయలు మండలం రుడకోట పంచాయతీ సర్పంచ్ మరియు సర్పంచుల పోరం అధ్యక్షులు కతారి సురేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చప్పలి మహేష్ గందేరు శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- మండల స్థాయిలో ఏకగ్రీవ తీర్మానం
- గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** జీకే వీధి మండల కేంద్రంలో సోమవారం గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తేదీ 09.08.2025 శనివారం నాడు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండల స్థాయిలో ఎంతో ఘనంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది. ఈ సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి ముఖ్య అతిథిగా హాజరై, గిరిజనుల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు, గ్రామ సర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పొత్తూరు కొండలరావు( టీడీపీ మండల అధ్యక్షులు),కాకూరి శేఖర్ (బీజేపీ మండల అధ్యక్షులు),సిద్దార్థ మార్గ్ (జనసేన మండల ఉపాధ్యక్షులు),కొర్ర బలరాం (జేఏసీ అధ్యక్షులు),సర్పంచులు సిరి బాల బుజ్జిబాబు, కుందేరి రామకృష్ణ,ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,బీజేపీ నాయకులుబోండ్ల చిరంజీవి, రీమల పాల్,పేసా ఉపాధ్యక్షులు లకే రామచంద్రుడు,పాతును రామరాజు (ఉద్యోగ సంఘ మండల అధ్యక్షులు),లోసెల రామకృష్ణ (రాష్ట్ర ఉపాధ్యక్షులు),కొర్ర మల్లేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి),ముక్కలి కామేశ్వరరావు (గౌరవ అధ్యక్షులు),సాగిన సత్యనారాయణ (ఉపాధ్యక్షులు),బొబ్బిలి లక్ష్మణ్ (వైసిపి మాజీ మండలాధ్యక్షులు),యువ నాయకులు: కొర్ర నారాయణరావు, మొట్టడం రామకృష్ణ, నూకరాజు, లకే రామారావు పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, గిరిజన సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి హక్కులు, హితాలు పరిరక్షించడానికి ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలను మన సంస్కృతిలో భాగంగా కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సమావేశం ముగింపులో, 9వ తేదీ జరిగే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ కమిటీ నియమించడమైందని, అన్ని గ్రామాల్లో కూడ కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

## రింతాడ పంచాయతీ అభివృద్ధి కోసం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రికి వినతి పత్రం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరు పర్యటనలో భాగంగా జీకే వీధి మండలం రింతాడ పంచాయతీకి చెందిన నాయకులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి రింతాడ పంచాయతీ అధ్యక్షులు కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు), ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ పాల్గొన్నారు. వినతి పత్రంలో వారు పేర్కొన్నట్లు, రింతాడ పంచాయతీకి చెందిన 32 గ్రామాలు గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి తీవ్రంగా దూరంగా మిగిలిపోయాయి. అనేక గ్రామాలకు ఇంకా సరైన రహదారి సదుపాయాలు లేకపోవడం, త్రాగునీటి సమస్యలు, మరియు ముఖ్యంగా రేషన్ డిపోలు దూరంగా ఉండటం వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికీ ప్రజలు డోలిమోతలపై ప్రయాణించాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేందుకు పెద్ద వాగులు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, రేషన్ డిపోలకు దూరంగా ఉన్న గ్రామాల్లో మినీ రేషన్ డిపోలు ఏర్పాటు చేయాలని వారు మంత్రి గారిని కోరారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్,నాయకులు గుండ్ల రఘువంశి, వనపల ఈశ్వరరావు, వీరేంద్ర కుమార్, జయరాజ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వి నగర్ నుండి సీలేరు పాలగడ్డ రహదారి మరమ్మత్తులు చేపట్టాలని జనసేన వినతి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరు పర్యటన సందర్భంగా గూడెం కొత్తవీధి మండలంలోని జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఈ వినతిని మంత్రికి అందజేశారు. గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ నుండి సీలేరు పాలగడ్డ వరకు రహదారి ఇప్పటికే మంజూరు అయినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని జనసేన నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఈ మార్గంలో ప్రయాణించడం అత్యంత కష్టంగా మారిందని, అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. అత్యవసర వైద్యం కోసం సీలేరు, ధారకొండ,సపర్ల హాస్పటల్‌కు వెళ్లాలన్నా రాకపోకలు క్లిష్టంగా మారాయని వారు పేర్కొన్నారు. ఈ రహదారి అభివృద్ధికి ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రభుత్వం మారినా ఈ సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమని జనసేన నాయకులు వ్యాఖ్యానించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఈ అంశాన్ని ప్రాధాన్యతతో తీసుకొని, తక్షణమే రహదారి పనులను ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాగరపు బాలకృష్ణ,కొయ్యం ఇమ్మానుయేల్, గబులంగి గణేష్,గుండ్ల రఘువంశి,వనపల ఈశ్వరరావు సుర్ల వీరేంద్ర కుమార్, పొట్టుకూరి జయరాజ్, కొర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ కుంభకోణంపై అధికారులు నిగ్గు తేల్చాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కు లేఖ



- రెండు నెలల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి
- జీవీఎంసీ అధికారులను ఆదేశించిన గంటా



**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 4.** :జీవీఎంసీ 7 వ వార్డు చంద్రంపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రెయిన్లలో పూడికతీత పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. మురుగుతో నిండిపోయిన డ్రెయిన్లను మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిలతో కలిసి సోమ వారం పరిశీలించారు. అనేక ఏళ్లుగా పూడిక తీయకపోవడం వల్ల 3 అడుగుల మేర వ్యర్థాలు మేట వేశాయన్నారు. రూ. 75 లక్షలతో డ్రెయిన్లు శుభ్రం చేసే పనులను ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని మనుషులతో చేయించడం వల్ల ఆలస్యమవుతుందని అంటున్నారని, వేగంగా.. నాణ్యంగా పనులు పూర్తి చేయడానికి అవసర మైతే మెషీన్ లు వినియోగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పోలీస్ సిబ్బందిని ఇస్తామన్నారు. అపార్ట్మెంట్ ల నుంచి వచ్చే వాడుక నీటిని జీవీఎంసీ డ్రెయిన్లలో కలపడాన్ని అడ్డుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు సరఫరా సరిగా లేదని స్థానికులు తెలియజే యగా.. అందరికీ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డుకు మధ్యలో ఉన్న డివై డర్ లో 2 నుంచి 3 అడుగులు సర్వీస్ రోడ్డులో కలిపితే ట్రాఫిక్ సమస్య కొంత పరిష్కారమవు తుందని.. ఆ దిశగా ఆమోదయోగ్య ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అలాగే చంద్రంపాలెంలో నిర్మించిన బస్ షెల్టర్ల వద్ద బస్సులు ఆపడం లేదని ఈ ప్రాంత మహిళలు ఫిర్యాదు చేయగా ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని బస్సులు ఆగేట్టు చేస్తానని హామీ ఇచ్చారు.

ఎండాడ భూ కుంభకోణంపై 2 నెలల క్రితమే లేఖ రాశా,ఎండాడ లో మాజీ సైనికోద్యోగి భూమి విషయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లేఖ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తాను రెండు నెలల క్రితమే ఈ భూమిపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాశానన్నారు. తప్పు చేసిన వారికి తగిన శిక్ష ఉండాలని, భూ కుంభకోణంపై అధికారులు నిగ్గు తేల్చాల్సి ఉందని గంటా తెలిపారు. అలాగే స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన ప్రస్తుతానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా వెంకట్రావు, అచ్యుతరావు, గరే గుర్నాథ్, జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, రమణ, మామిడి దుర్గారావు, బోయి శ్రీను, నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గో హాస్పిటల్స్ వారి ఉచిత కళ్లజోడుల పంపిణీ

- 150 మందికి పైగా లబ్ధి
- కౌన్సిలర్ రాజేష్ చేతుల మీదుగా పంపిణీ



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగష్ట్ 04) :** గత నెల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో గో హాస్పిటల్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులకు ఉచితంగా కళ్లజోడులు అందజేసే కార్యక్రమం సోమవారం నాడు నర్సీపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ చిన్న కుమారుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ లబ్ధిదారులకు ఉచిత కళ్లజోడులను అందజేశారు. విశాఖపట్నం శంకర్ ఐ హాస్పిటల్ మరియు గో హాస్పిటల్స్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 21 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) కూడా నిర్వహించడమయ్యింది. అలాగే 150 మందికి పైగా లబ్ధిదారులకు కంటిచూపు అవసరానికి అనుగుణంగా రూ.1200 నుండి రూ.1500 విలువైన కళ్లజోడులను గో హాస్పిటల్స్ వారు ఉచితంగా అందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యం పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రాధాన్యత, వారికి ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధత మరోసారి వెల్లడయినట్టు పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు. ఉచిత కళ్ళజోడు అందజేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు, గో హాస్పిటల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## "యాప్‌ల గోల తగ్గించాలి - ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ఆందోళనలో అంగన్వాడీలు"





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:**సర్కార్ ప్రవేశపెట్టిన అనేక యాప్‌ల ద్వారా అంగన్వాడీలపై పెరిగిన పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ, సోమవారం అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ, "యాప్‌ల గోల తగ్గించకపోతే పోరాటం ఆగదు" అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వంతో పాటు అధికారులు ఇప్పటివరకు వారి విన్నపాలపై స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసనలో భాగంగా, చాలామంది అంగన్వాడీ ఉద్యోగులు "సరిగ్గా పనిచేయని సెల్‌ఫోన్లు మాకు వద్దు" అంటూ తమ వద్ద ఉన్న ఫోన్లను సంబంధిత ఐసిడిఎస్ పీఓ కార్యాలయాల వద్దకు తీసుకువచ్చి అందజేశారు. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది ఫోన్లు స్వీకరించేందుకు నిరాకరించడంతో, ఆఫీసుల ఎదుటే భీష్మించి కూర్చుని నిరసన తెలియజేశారు. చివరికి ఫోన్లను కార్యాలయాల్లో ఉంచి, ఆ క్షణాన్ని ఫోటోలు తీసి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి మండల అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్. సత్యవతి, సోమలి అప్పలనరస, కోశాధికారి జి. వెంకటి, భువనేశ్వరి, చిరంజీవి మేరీ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలపై మానసిక ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం ఐదు యాప్‌లను అనివార్యంగా అమలు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పిల్లల దత్తత ప్రక్రియను నిర్వహించాలి

- సంబంధిత పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 04** : కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం పిల్లల దత్తత ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాన్ కార్డు, ఆదాయ, వయస్సు, నివాస, వివాహ, ఆరోగ్య ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుం దని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించా లని పేర్కొంటూ సంబంధిత పోస్టర్ను సోమవా రం జరిగిన పీజీఆర్ఎస్ లో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సూచనలు చేశారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అదనపు సమాచారం కొరకు దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, ఐసీడీఎస్ పీడీ, ఇతర అధికారులను గానీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారిని గానీ లేదా డబ్ల్యూ డబ్ల్యూ ఎస్.సి ఎ ఆర్ ఎ.డబ్ల్యూ. సి.డి.జి ఓ వి.ఇన్ వెబ్ సైట్ ను సంప్రదించవ చ్చని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో ఆయనతో పాటు జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి పాల్గొన్నారు.

## అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:**అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగాలంటే అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వమే మార్గమని మాజీ ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ అభిప్రాయపడ్డారు.ప్రజల సంక్షేమం కోసం ఈ కూటమి తీసుకువచ్చే విధానాలు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు.మహేష్ మాట్లాడుతూనే వృద్ధాప్య, వితంతు పింఛన్లను ఏకకాలంలో రూ.4000కి పెంచడం,తల్లి కి వందనం పథకం కింద ఒకే ఇంట్లో చదివే విద్యార్థుల సంఖ్యను అనుసరించి అందరికీ వర్తింపజేయడం,మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఇవ్వడం, గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం, గిరిజనులకు ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా లక్ష రూపాయలు మంజూరు చేయడం,రైతులకు పీఎం కిసాన్‌తో కలిపి "అన్నదాత సుఖీభవ" పథకం ద్వారా రూ.20,000 మద్దతు అందించడం,గిరి రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ధారణ,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వ విశిష్టతనిని ప్రతిబింబిస్తున్నాయన్నారు.
"అభివృద్ధి, సంక్షేమం ఈ రెండూ కళ్లలా ఈ కూటమికి ప్రాణం. కాబట్టే ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి%-%సంక్షేమం కూటమి ప్రభుత్వమే అవసరం," అని ముక్కలి మహేష్ స్పష్టంచేశారు.

# కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే డెలివరీ



- 69 సబ్ డిపోలు ఏర్పాటులి
- పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 04:** ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు.
సోమవారం పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) పర్యటనలో పాడేరు మండలం మినుములూరు లో డిఆర్ డిపో, అలాగే సుంద్రుపుట్టులో మండల స్థాయి గోదాములు(ఎం.ఎల్.ఎస్ పాయింట్స్) పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పౌరసరపరాల శాఖ, గిరిజన కార్పోరేటివ్ వ్యవస్థ నుంచి ప్రతి గ్రామంలో రేషన్ అందుతుంది అనే అంశంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం కోసం ఈ పర్యటన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థను ఇంకొంచెం ప్రక్షాళన చేసి ఆధునీకీకరణ ఆలోచనతోటి తప్పకుండా వీళ్ళందరూ కోరినట్టు వాళ్ళకు కావలసిన నిత్యావసర సరుకులు ఇక్కడే తక్కువ ధరకు అందించడానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో పద్ధతి ప్రకారం అందజేయుటకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎండిఓ వాహనాల ద్వారా పూర్తి స్థాయిలో పంపిణి సక్రమంగా జరగలేదని,ఎక్కడో ఒక్క చోట కొంత సమయం అందుబాటులో ఉంచేవారని ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారన్నారు.షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చని, ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఉన్నా వాటిని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అదే విధముగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మన రాష్ట్రము మరింత గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అహర్నిశలూ అందరం కృషి చేస్తున్నామన్నారు.ఈ పరిశీలనా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పౌర సరఫరాల అధికారి బి మోహన్ బాబు, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ వంపూరి





గంగులయ్య సిఎస్డిటి ప్రశాంత్,పౌర సరఫరాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## యూరియా కొరత మరియు రైతాంగం సమస్యలు





- జిల్లా రైతాంగం తరపున జిల్లా కలెక్టర్ వినతిపత్రం
- రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- రైతులకు కావలసిన యూరియాను వెంటనే సప్లై చేయాలి
- కూటమి ప్రభుత్వం పాలనలో 250మంది అన్నదాతలు ఆత్మహత్యచేసుకున్నారు
- రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంది..
- వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 4** :వైఎస్ఆర్సీపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశా లు మేరకు.. జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం లో యూరియా కొరత మరియు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పై జిల్లా రైతాంగం తరపున ఆ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గారికి పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.రైతును రాజుగా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పంట విత్తనం వేసిన దగ్గర నుండి పంటకు మద్దతు ధర వచ్చేవరకు రైతన్న లకు జగన్ సర్కారు భరోసాగా ఉండేది అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు , పంపిణీ చేస్తే రైతు భరో సా కేంద్రాలకు రైతులు వచ్చినప్పుడు జగన్ గారు గుర్తుకు వస్తారని కక్షతో కూటమి ప్రభు త్వం రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం చేసిందని అన్నారు.ఈ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రైతులకు కావలసిన యూరియా కేటాయింపు విషయంలో డిమాండ్ కు సరిపడా సప్లై లేదని మండిప డ్డారు.రాజకీయాల్లో 40 సంవత్సరాలు అనుభ వం ఉందని సంపద సృష్టిస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పిన చంద్రబాబు రైతన్నకు కావలసిన యూరియా సరఫరా చేయలేక పోతున్నారు అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా రైతులు మేలు కోరి రైతు సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నపూర్ణ వంటిదని అలాంటి రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడిన ఈ 14 నెలలు కాలంలో రాష్ట్రంలో 250 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారంటే వ్యవసాయ రంగాన్ని ఈ కూటమి ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. రైతు సంక్షేమానికి జగన్ గారు ఇస్తున్న సంక్షేమానికి మించి రైతు భరోసా" పథకం ద్వారా రైతులకు భరోసా ఇస్తామని ప్రమాణం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు రైతన్నలకు న్యాయం చేయడం లేదని మండి పడ్డారు. నిన్న రైతు భరోసా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నేను బ్రతికి ఉన్నంత వరకు రైతుకు భరోసా అనేది ఉండదు అని చంద్రబాబు నాయుడు అన్న మాటలకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో అన్నదాత సంతోషంగా ఉంటేనే దేశం బాగుపడుతుందని వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఈ రాష్ట్రంలో అన్నదాత లను ఆదుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో శాసన మడలి సభ్యురాలు వరుదు కల్యాణి , సమన్వయ కర్తలు మళ్ళ విజయ ప్రసాద్ , మొల్లి అప్ప రావు, జిల్లా పరిశుత్తు వైస్ చైర్మన్ సుంకరి గిరి బాబు , డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , పార్టీ ముఖ్య నాయుకులు జహీర్ అహ్మద్ , గోలగాని శ్రీనివాస్ , అల్లంపల్లి రాజ బాబు , ఎం.పి.పి రాంబాబు , మండలమ అధ్యక్షులు బంకు సత్యం , జిల్లా ప్రధాన కార్యదర్శులు ముచ్చల సురేష్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు అబంటి నాగ శైలేష్ , పెడాడ రమణి కుమారి, సనపాల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, కర్రి రామి రెడ్డి, వంకాయల మారుతి ప్రసాద్, నీలి రవి, రాష్ట్ర , కార్పొటర్లు శశికళ , బిపిఎన్ కుమార్ జైన్ , జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి పల్ల దుర్గారావు డా. మంచా నాగ మల్లేశ్వరి , మక్సూద్ అహ్మద్ , ఎమ్మండి సత్యనారాయణ, కంచుమూర్తి పద్మ శేఖర్ , శ్రీదేవి వర్మ , బొర్రా విజయ లక్ష్మి , రామ కృష్ణ రెడ్డి , అప్పన్న , శిరీష్ , మజ్జి జ్యోతి , మధుసూదన్ రెడ్డి , రామ్ భక్త నాయుడు , సత్యవతి, పార్వతి తదితరాలు పాల్గొన్నారు.

## నేటి నుండే రైతు సదస్సులు...!

- రెండు నెలలు మంగళ, బుధవారాల్లో
- మండల వ్యవసాయ అధికారిణి భానుప్రియ వెల్లడి



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4** :మండలంలో అన్నిరెవిన్యూ గ్రామాల్లోను ఈ నెల మంగళవారం 5 వ తేదీ నుండి ప్రతి మంగళ, బుధవారం వరాల్లో 2 నెలల పాటు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారిణి భానుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, పిసా కమిటీ సభ్యులు, రైతు సంఘాలు, రైతులు ఈ సదస్సులకు హాజరయ్యి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నేటి నుండే రైతు సదస్సులు...!

- రెండు నెలలు మంగళ, బుధవారాల్లో
- మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి టి.మధుసూదన్ రావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో అన్నిరెవిన్యూ గ్రామాల్లోను ఈ నెల మంగళవారం 5 వ తేదీ నుండి ప్రతి మంగళ, బుధవారం వరాల్లో 2 నెలల పాటు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి తుచ్చా మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, పిసా కమిటీ సభ్యులు, రైతు సంఘాలు, రైతులు ఈ సదస్సులకు హాజరయ్యి విజయవంతం చేయాలని కోరారు.

# దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి





- అన్నదాతకు అండగా నిలబడాలి
- భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా

**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 4 :**దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి చేసి.. వారికి అండగా నిలబడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ ఆఫీస్ లో కొత్త కమిటీతో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో నూ.రాష్ట్రంలోనూ. రైతు కోసం పని చేసే ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా యన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు.. పీఎం కిసాన్ కింద రూ. 6 వేలు కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున 46.85 లక్షల మంది రైతులకు రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందిస్తు న్నట్టు వెల్లడించారు. రైతు బిడ్డగా వ్యవసాయ కష్టం తనకు తెలుసునని.. పండించే పంట ధర నిర్ణయించుకోలేని నిస్సహాయత రైతుదని ఆవేదన వ్యక్తం చేశారు. భీమిలిలో బలమైన జనసేన నాయకుడైన పంచకర్ల సందీప్ కూటమి ధర్మానికి కట్టుబడి.. తనకు 93 వేల రీసౌండ్ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజకీయంగా భవిష్యత్ లో సందీప్ ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. అధికారంలో ఉండగా ఇంట్లో నుంచి బయటకు రాకుండా చంద్రబాబు గేటును తాళ్లతో కట్టేసిన.. విశాఖలో పవన్ కళ్యాణ్ ను హోటల్ నుంచి బయటకు రానివ్వని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జె న్సీ పాలన నడుస్తుందనడం పట్ల మండిపడ్డారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంట్లోంచి కాలు సైతం బయట పెట్టలేరని వ్యాఖ్యానిం చారు. కేవలం ప్రజాస్వామ్యంపై గౌరవంతో జగన్ పర్యటనలకు 2 వేల నుంచి 3 వేల మంది పోలీ సులను రక్షణ కోసం ఉంచుతున్నామని తెలిపా రు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇదే స్థాయి లో కొనసాగితే ఒక్క సీటు కూడా దక్కదనే ఫ్రస్టేషన్ లో జగన్మోహన్ రెడ్డి పిచ్చి పీక్స్ కి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రధాన కేసుల్లో నిందితుడుగా ఉన్న దోషులను స్వాతిముత్యా లుగా ప్రజలకు పరిచయం చేసిన ఆణిముత్యం జగన్మోహన్ రెడ్డి అని విమర్శలు గుప్పించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, మాజీ మంత్రి పడాల, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయ కులు సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, కసిరెడ్డి దామోదరరావు, చెట్టిపల్లి గోపీ, బొడ్డేటి రఘు, కైలాష్ రెడ్డి, అక్కరమాని వెంకట్రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ములగాడ- మారుతి సర్కిల్ రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలి

- నూతన రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టకపోతే
- ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని సి.పి.ఎం. డిమాండ్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 4 :**జీవీఎంసీ 58వ వార్డు ములగాడ నుండి షీలా నగర్ పోర్టు రోడ్డు మారుతి సర్కిల్ వరకు నూత న సిసి రోడ్ నిర్మించి ఇరువైపులా కాలువలు, ఎల్.ఈ.డి విద్యుత్ దీపాలు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు విశాఖ పోర్టు అథారిటీ చైర్మన్, విశాఖ నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ ,విశాఖ జిల్లా కలెక్టర్లకు సిపిఎం పార్టీ మరో మారు వినతులు సమర్పిం చింది.అనంతరం మీడియానుద్దేశించి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ జివియంసి 58వ వార్డు పరిధి ములగాడ గ్రామం మారుతి సర్కిల్ మీదుగా మల్కాపురం, గాజువాక ప్రాంతాలకు సంబంధిం చిన వేలాది మంది ప్రజలు వివిధ వాహనాల ద్వారా నగరానికి రోజూ రాకపోకలు సాగిస్తు న్నారు .ఈ రోడ్డు పూర్తిగా శిధిలమై, గోతులమ యమై, వర్షాలకు నీరు నిలువ ఉండిపోయి వాహనచోదలకు తీవ్ర ఇబ్బంది అవుతోంద న్నారు.అదే విధంగా పలువురు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ రహదా రిలో వీధిల్కెట్లు సదుపాయం సరిగా లేక రాత్రుల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ప్రైవేట్ సంస్థల ద్వారా పోర్టుకు సంబంధించిన ఎగుమతులు, దిగుమతుల కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.ప్రైవేట్ సంస్థల భారీ వాహనాలు రేయింబవళ్ళు ఈ రహదారిలో ప్రయాణిస్తూ తీవ్ర దుమ్ము, ధూళితో పాటు రసాయనాలు వెదజల్లుతున్నాయి. దీనివలన ఈ రహదారిలో ప్రయాణించే వారితో పాటు 58వ వార్డు పరిధిలోని కాలనీల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. ఈ గోడౌన్ ల యాజమాన్యాల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.పోర్టు యజమాన్యం, జిల్లా అధికారులు, జివిఎంసి కమిషనర్, విశాఖ మేయర్ వెంటనే జోక్యం చేసుకుని నూతన రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టి, రోడ్డుకు ఇరువైపులా ఎల్ఈడి దీపాలు, కాలువలు ఏర్పాటు చేసి,ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యాలకు రక్షణ కల్పించాని డిమాండ్ చేశారు.

సి.పి.ఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి పైడిరాజు మాట్లాడుతూ ములగాడ మారుతి సర్కిల్ నూతన రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్ట కపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ నాయకులు ఆర్ లక్ష్మణ మూర్తి, కే.పెంటారావు, ఎం.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 31 ఫిర్యాదులు స్వీకరణ





సత్వర పరిష్కారం కోసం అధికారులకు జిల్లా ఎస్పీ తఆదేశాలు

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 4 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 31 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 16, కుటుంబ కలహాలు 6, ఇతర విభాగాలకు చెందినవి 9గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, "ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 13 వ వార్డులోవైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం





- గ్రామ సింహాల గర్జనకు భయపడేది లేదు
- తలెత్తుకుని నిజాయితీగా మాట్లాడే స్థాయి మనది
- కూటమి ఏడాది పాలనలో తొలి అడుగుతో రాష్ట్రం నాశనం
- అడ్డంకులు అవరోధాలు ఎదురైనా పోరాడి నిలుద్దాం
- వైసిపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 4:** కూటమి ఏడాది పాలనలో కుళ్ళు కుతంత్ర సాధింపు చర్యలతోరాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు ఎదుటి తిరిగే పరిస్థితికి రాష్ట్ర పాలన దిగజారిందని, ప్రజల పక్షాన ప్రతిపక్షాలు నిలిచి ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక కూటమి నాయకులు వెనుతిరుగుతున్నారని ఆదివారం తూర్పు నియోజకవర్గం 13 వ వార్డులో వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ఎద్దేవ చేశారు.

జీవీఎంసీ 13వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంనిర్వహించారు. ప్రారంభోత్సవాని ముఖ్య అతిథులుగా వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు.జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి పాల్గొన్నారు. ముందుగా ఆరిలోవకాలనీ చివరి బస్‌స్టాప్ వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్ఆర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారన్నారు. వై.యస్. జగన్ సంస్కరణలు తీసుకువస్తే చంద్రబాబు వాటిని ఖూనిచేశారని ఆరోపించారు.సంక్షేమ పథకాలు మూలన పడ్డాయని, తల్లికి వందనం డబ్బులు, ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు బదిలీ కాలేదని అనేక కారణాలు చూపి ఉచిత సిలిండర్లు లబ్ధిదారులను మోసం చేశారని,నిరుపేద కుటుంబాలు అప్పులు చేసి ఫీజులు చెల్లించారని, ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. 13 వ వార్డులో వార్డు కార్యాలయం ఏర్పాటుచేయడం చాలా సంతోషకరమని, పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని దానికి సత్యాల వెంకట్ ఉదాహరణ అని, ఇప్పటికీ పార్టీ వెంట నాయకులు కార్యకర్తలు పార్టీ వెంట ఉంటారు అన్నదానికి పార్టీ కార్యాలయమే నిదర్శనమని,ఐకమత్యంతో కార్యకర్తలు పనిచేసి రాబోయే ప్రతి ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించాలని కోరారు. తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు మాట్లాడుతూ తూర్పులో పార్టీకి మంచి బలమైన కార్యకర్తలు వున్నారని,పార్టీని మరింత బలోపేతం చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నమ్మకంతో కనిపెట్టుకొని ఉన్నవారికి న్యాయం జరుగుతుందని, దానికి 13వ వార్డు అధ్యక్షుని నన్ను నియమించడమే ఉదాహరణ అన్నారు. వార్డులో అందరినీ కలుపుకోనిపోతానన్నారు. పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా దానిని వార్డులో ప్రజలకు తెలియపరిచే విధంగా కార్యక్రమాలు చేపడతానాని, ప్రజల సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఇతర వార్డులు కార్పొరేటర్లు మరియు ఇన్చార్జులు మువ్వల సురేష్,పల్ల దుర్గారావు,పీతల గోవిందు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, అల్లంపల్లి రాజబాబు,శ్రీనివాస్ పాత్రో,సత్యాల సాగరిక, దుర్గారావు,ప్రసంగి వాసు, వానపల్లి ఈశ్వరరావు.జగదీష్, వార్డు యువత అధ్యక్షులు. బంగారు రాజు,వార్డు మహిళా అధ్యక్షురాలు బేగం.వనుము వరలక్ష్మికాకర గోవిందు, పోలారావు విమల,సీనియర్ నాయకులు,యూత్‌నాయకులు,బూత్ కన్వీనర్లు, మహిళా నాయకురాలు,వివిధ అనుబంధసంఘలాఅధ్యక్షులు వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చాపరాతిపాలెం గ్రామ మధ్య వీధికి 200 మీటర్ల సీసీ రోడ్డుకు వినతి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగష్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలోని చాపరాతిపాలెం గ్రామం మధ్య వీధిలో 200 మీటర్ల సీసీ రోడ్డును మంజూరు చేయాల్సిందిగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి రాతపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం మండల కేంద్రం గూడెం కొత్త వీధిలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ని గ్రామ ప్రజలు, పంచాయతీ ప్రతినిధులు కలసి మధ్య వీధిలో రోడ్డుపై ఉన్న సమస్యను వివరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన పెసా ఉపాధ్యక్షులు గడుతూరి జయరామ్ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే ప్రజా ప్రతినిధుల సమక్షంలో వినతిపత్రాన్ని ఎమ్మెల్యే గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రింతాడలో "స్వచ్ఛతే సేవ" పై కళాజాతర కార్యక్రమం



కళారూపాల్లో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగష్టు 4:**స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో, అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాతర బృందం ఆధ్వర్యంలో రింతాడ గ్రామపంచాయతీ హెడ్ క్వార్టర్‌లో సోమవారం నాడు కళాజాతర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వీఆర్వో కృష్ణారావు, 1 %డ% 2 సచివాలయ అధికార సిబ్బంది, కూటమి నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కళాజాతర బృందం ప్రజలకు పాటలు, నాటికలు, నృత్యాలు వంటి కళారూపాల ద్వారా పరిశుభ్రతపై సందేశాలు అందించారు. ముఖ్యంగా: ఇంటి పరిసరాల పరిశుభ్రత, తడి - పొడి చెత్త వేరు చేయడం,ఇంటింటా చెత్త సేకరణ,ప్లాస్టిక్ నిషేధం,దోమల నివారణ,బాల్య వివాహాల నివారణ,ఆరుబయట మలమూత్ర విసర్జన నివారణ పై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మరియు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ , "ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రతను పాటించాలి. మనం నివసించే ప్రతి వీధిని శుభ్రంగా ఉంచుకోవాలన్న బాధ్యత మనందరిపై ఉంది" అని పేర్కొన్నారు.

# ఇరగాయి ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించాలని ఫిర్యాదు.

**అరకులోయ పెన్ పవర్ 4:**మండలంలోని ఇరగాయి పంచాయతీ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం నిర్మాణానికి సహకరించాలని. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని స్థానిక గ్రామస్తులు అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ డీఈఓ కు ఫిర్యాదు చేసినట్టు ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి ఇరగాయి ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని. కూర్చొని సక్రమంగా చదువుకోవటానికి సరియైన పాఠశాల భవనం లేదని. నూతన పాఠశాల భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని స్థానిక గిరిజన గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. పాతబడిన పాఠశాల భవనంలో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు కూర్చుని విద్యాభ్యాసం చేస్తున్నారని విద్యార్థుల తల్లితండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద గాలివాన తుఫాను సమయంలో పాతబడిన పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని. తక్షణమే పాఠశాల భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం లేకపోవడం దురదృష్టకరమని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు . విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న కనీస మౌలిక సౌకర్యం లేకపోవడం. విద్యాభివృద్ధికి ఆటంకం కలుగుతున్నాయని. విద్యార్థులకు సౌకర్యాలు లేక, పాఠశాల భవనంలో మౌలిక సదుపాయం లేక విద్యాభివృద్ధి కుంటి పడుతుందని. తమ పిల్లలు



భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని విద్యా బోధన ఎలా చేస్తారని, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. తక్షణమే ఇరగాయి పాఠశాల భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేనియెడల పంచాయతీ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో, ధర్నా నిరసన రాస్తారోకో నిర్వహిస్తామని. ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం చేపడతామని స్థానిక గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ సిబంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డిఎస్సీ పై ఆగస్టు 9 న ప్రకటన చేయాలి.

- డిఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం




**అరకులోయ పెన్ పవర్ 4:**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని. ఆగస్టు నెల 1 నుండి 8 వరకు జీపు జాత 400 కిలోమీటర్లు 300 గ్రామాల్లో భాగంగా అరకులోయ మండలం పద్మాపురం గ్రామంలో జీపు జాత చేరుకుని జరిగిన సమావేశంలో జీపు జాత రథసారథులు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ సత్యనారాయణ,సాగిన ధర్మన్నపడాల్ భాను, నాయుడు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన వంద శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, ఆగస్టు నెల 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియమాల చట్టం , ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఆగస్టు 9నే ప్రకటించాలని గిరిజనులకు 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ ఆగస్టు 9న ప్రకటించాలని ఎస్టీలకు చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయాలని. 5 వ షెడ్యూల్ పకడ్బందిగా అమలుచేయాలనీ. ఆదివాసీలకు 100 రిజర్వేషన్ ఇవ్వాలని ఏజెన్సీలో దామాషా పద్ధతి రిజర్వేషన్ వద్దు 100 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్, గురుకులం పోస్టులు మినహాయింపు ఇవ్వాలని,
ఏకలవ్య విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు స్థానికులతో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మాపురం సూపర్ ఎంపీటీసీ రాజకుమార్ ఉపసర్పంచ్ భగత్ రామ్ గ్రామ పెద్దలు సన్యాసీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకు ఐసుబాబు రామారావు ,రాము ,కొండ శ్రీను,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి వారి

- సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్






**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 4:**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
ఆగస్టు 4, సోమవారం నాడు నిర్వహించారు.
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగావిని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లా డి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్య క్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు 32 ఫిర్యా దులను స్వీకరించారు.ఆయా ఫిర్యాదు ల్లో భూతగాదాలకు సంబంధించినవి 15, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, మోసాలకు పాల్పడినట్లు 1,ఇతర అంశాలకు సంబంధించి నవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబం ధిత అధికారులు ఫిర్యాదు అంశాలను
పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచార ణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించా రు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం సోమవారం స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణకు విశాఖపట్నం, తగరపువలసకు చెందిన ఉప్పాడ బాల ఆదిత్య రెడ్డి ఒక లక్ష రూపాయలు నగదు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థాన ప్రోటోకాల్ కార్యాలయమునందు చెల్లించి, తగిన రశీదు పొందారు. ఈ విరాళాన్ని దేవస్థాన ఖాతాలో జమ చేసి, దానిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం బాల ఆదిత్యరెడ్డి తరపున భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించవలసిందిగా వారు దేవస్థాన అధికారులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి దాతను అభినందించి, స్వామివారి నిత్య అన్నప్రసాద బాండును అందజేశారు. అనంతరం వారికి శ్రీ స్వామి వారి దర్శనం, ప్రసాదాలు అందజేశారు.

## మహిళలకు రక్షణ కవచం శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్



విజయనగరం మహిళా పిఎస్ డీఎస్పీ ఆర్.గోవిందరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 4.** :జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అదేశాల తో విజయ నగరం పట్టణంలోని సెయింట్ మేరీ హైస్కూల్ విద్యార్థునిలకు శక్తి యాప్ పట్ల ఆగస్టు 4న అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్. గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ - విద్యార్థినులకు (ఎస్.ఓ.ఎస్)
మొబైల్ యాప్ ఏ విధంగా డౌన్లోడ్ చేయడం, దాని పని తీరును గురించి క్షుణ్ణంగా వివరిం చారు. మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఉంటుందని, ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడుఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసి నట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు ఈ యాప్లో సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఉందని,మహిళలు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలు, ఆటోల్లో ప్రయాణించినపుడు సేఫ్ ట్రావెల్ ఆప్షన్పై క్లిక్ చేసి, చేరుకోవాల్సిన ప్రాంతాన్ని నమోదు చేస్తే, వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకొనేంత వరకు వారి ప్రయాణంపై పోలీసులు నిఘా పెడతారన్నారు. విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టుకొని, చదువుకోవాలని ఇతరులపట్ల ఆకర్షితులు కావద్దని, వారు చెప్పే మాయమా టలు నమ్మి, జీవితాలను నాశనం చేసు కోవద్ద న్నారు. 18సం.లు నిండకుండా అమ్మాయిలు ఇష్టపూర్వకంగా వ్యవహరించినా, వేధించినా, వెంటపడినా పోక్సో చట్టం క్రింద నేరంగానే పరిగణిస్తార న్నారు. ఈ తరహా నేరాల్లో నిందితులుగా ఉన్న వ్యక్తుల జీవితాల పూర్తిగా నాశనమవుతాయని, నేరం నిరూపణ అయితే 10 నుండి 25 సం.లు వరకు జైలుజీవితం అనుభవించాల్సి వస్తుందన్నారు. కావున, విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు, ఆకర్షణల కు లోనుకావద్దన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో చురుకుగా వుండే విధ్యార్థులు మరియు
ఉపాధ్యాయులతో శక్తి వారియర్ టీమ్ను ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్యా నికి సూచించారు. విద్యార్థినులకు విద్యతో పాటు స్వీయ రక్షణ మెలుకువలు కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు, మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి గురించిన సమాచారం ఏదైనా తెలిస్తే డయల్ 100/112 కు లేదా 1972 కు గాని వెంటనే తెలియజేయాలని విద్యార్థులను డిఎస్పీ ఆర్.గోవిందరావు కోరారు.
ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ శిరీష, వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్, శక్తి బృందం కానిస్టేబుళ్ళు, పాఠశాల ఉపాధ్యా యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అప్పన్న స్వామి అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 4 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో సోమవారం విశాఖపట్నం, మహారాణిపేటకు చెందిన డా. కె. సూర్యప్రకాశ్ రావు, శ్రీలక్ష్మి దంపతులు, కె. రవిశంకర్, భాగ్య నిరంజన్ దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారి నిత్య ప్రసాదం వితరణకు లక్ష రూపాయల చెక్కు రూపంలో విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని పి.ఆర్.ఓ. కార్యాలయంలోని డొనేషన్ కౌంటర్ నందు, సీనియర్ అసిస్టెంట్ వి.సూర్యనారాయణకి అందజేశారు. ఈ విరాళంపై వడ్డీతో ప్రతి సంవత్సరం ఒక్క రోజు స్వామివారి నిత్య అన్నప్రసాదాన్ని తాము మనమరాలు కె. సంచిత పేరున భక్తులకు స్వామివారి అన్న ప్రసాదాన్ని అందించాలని దాత దంపతులు కోరారు. దాతకు స్వామివారి దర్శనానంతరం, ఆలయ పర్యవేక్షణాధికారి బరువు వాసు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీ స్వామివారి కృప ఆశీస్సులు దంపతులకు ఎల్లప్పుడూ ఉండాలని దేవస్థానం యాజమాన్యం ఆకాంక్షిస్తోంది.

## ఆర్జిత సేవల్లో భాగంగా శ్రీ స్వామివారి గరుడ సేవ



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 4 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలంలో శ్రీ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం,



మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 4 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 4 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలంలో శ్రీ స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# కుట్రలు కృతం తాలు ఉన్న ప్రభుత్వము. కూటమి ప్రభుత్వం






**ఎన్నికల హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి**

**పద్మనాభం,పెన్ పవర్ ఆగస్టు 4. :** ఎన్నికల హామీల్లో నెరవేర్చని కోటమీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు వైసీపీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. మండలంలోని మద్ది గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్త సమావేశంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ముందుగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం 14 నెలలు గడిచి ప్రజలకి ఏం చేసిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజలను మోసగించి పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు. ఈ విషయమై ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాల పాట నడిపించా లన్నారు. పార్టీ నిర్వాహకులకు ఉన్నతమైన భావనలు లేనప్పుడు అభివృద్ధి ఎలా జరుగు తుందనరు.కూటమి ప్రభుత్వం. కుట్రలు కృతం తాలు ఉన్న ప్రభుత్వమని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ శిక్ష పథకాలను ఏడాది పూర్తయిన అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో పేద ప్రజలను మోసగించి జగనన్న ఇచ్చిన పథకాలతో పాటు సూపర్ శిక్ష పథకాలు కూడా అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చారన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తానని ఇప్పటివరకు ఒక గ్యాస్ సిలిండర్ కూడా ఇవ్వకుండా ఎప్పుడో అమలు చేసిన దీపం పథకం 2 మహిళల కే వర్తిస్తుందని ఆంక్షలు పెడుతున్నారు అన్నారు. ఇటువంటి మాస పూరితమైన ప్రకటనలు చేసి అధికారం చేదు ఎక్కించుకోవడం వారికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి యాదాద్రి పూర్తయిపోయిన 1,70,000 కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా పంపిణీ చేయలేదని ఆయన అన్నారు. కొత్తగా పింఛన్లు ఇస్తున్నామ ని డప్పు కొట్టుకొని తిరుగుతున్న ప్రభుత్వం.

# బెహరా నర్సింగ్ కళాశాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్ట్ 4 :** జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహరా నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నాలుగవరోజు గణంగా నిర్వహించారు. వారం రోజులపాటు తల్లి పాల వారోత్సవాలను పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, బాలింతల గృహాల్లో నిర్వహిస్తున్నామని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డా. హిందుమతి తెలిపారు. కొత్త పాలెం, నాగేంద్ర కాలనీలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బాలింతలకు తల్లిపాలు వల్ల బిడ్డలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం బాలింతల గృహాల్లో ప్రసవానంతరం చేయవలసిన వ్యాయామాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు అనుషప్రియ, నీరజ, సంయుక్త, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ ఉప ఎన్నికకు కూటమి నేతలు కోట్లు ఖర్చు

**వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**



**వైయస్ఆర్ జిల్లా: పెన్ పవర్, ఆగస్ట్ 4** కేవలం12 నెలల పదవి కలిగిన ఒక చిన్న మండల జడ్పీటీసీ ఉప ఎన్నికకు కూటమి పార్టీ నేతలు కోట్లు ఖర్చు పెట్టీ నాయకులను కొనుగోలు చేస్తున్నారని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం అందరూ ఆసక్తిగా చూస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 1978లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడ రాజకీయాలు ప్రారంభించారని, అప్పటి నుంచీ ఏ ఎన్నికలో కూడా వారి కుటుంబం ఓడిపోలేదని తెలిపారు. పులివెందుల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ నియోజకవర్గాన్ని వాళ్ళు సొంత ఇల్లులా చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ నియోజవర్గంలో జరగని అభివృద్ధి ఇక్కడ జరిగిందని తెలిపారు.
ఇప్పుడు జరిగేది 12 నెలల పదవి కలిగిన ఒక చిన్న మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక అని శివప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. గత జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి అకాల మరణం తర్వాత ఈ ఉప ఎన్నిక జరుగుతోందని అన్నారు. సాధారణంగా పదవిలో మరణిస్తే మళ్ళీ సానుభూతితో వాళ్ళకే వదిలేసే వాళ్ళు కానీ ఇప్పుడు ఆ చిన్న ఎన్నిక కోసం టిడీపీ పోటీకి దిగిందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా టీడీపీ పోటీ చేయాలి కానీ పోలీసులను నమ్ముకుని వారు పోటీలో దిగుతున్నారని మండిపడ్డారు.
ఆయన ఇంకా మాట్లాడుతూ...' ఇక్కడ మీ బలం నామమాత్రమే అని మీకూ తెలుసు. ఈ మండలంలో 10,600 ఓట్లు ఉంటే గత 2024లో 3400 ఓట్ల మెజారిటీ వచ్చింది. అయినా మీరు దంబికాలు పోతున్నారంటే మీరు ప్రజల్ని నమ్మి పోటీకి దిగలేదు. మేము ప్రజల్ని నమ్మి పోటీకి దిగాం. పులివెందుల ప్రజలు విశ్వాసానికి మారు పేరు. ప్రతిసారి వారు వైఎస్ కుటుంబ గౌరవాన్ని పెంచుతున్నారు. కానీ టీడీపీ డబ్బు, పోలీస్‌ను నమ్మి ఎన్నికల్లో దిగుతున్నారు.
ఇప్పుడు పులివెందులలో నాయకులను కొనడానికి వ్యాపారం చేస్తున్నారు. కోట్లు ఖర్చు పెట్టీ నాయకులను కొనేందుకు లావాదేవీలు చేస్తున్నారు. పోలింగ్ దగ్గర పడే కొద్దీ అక్రమ కేసులు, బైండోవర్‌ల పేరుతో పోలీస్‌లను వినియోగిస్తారు. స్పష్టంగా ఫ్రీ పోలింగ్ జరిగితే 4 వేలకు పైగా వైఎస్సార్‌సీపీకి మెజారిటీ వస్తుంది. వైఎస్ జగన్‌ను ఓడించాం అని జబ్బలు చరుచికోవడానికి తాపత్రయం పడుతున్నారుకానీ అది మీ వల్ల కాదు…ఈ పులివెందుల ప్రజలు చాలా తెలివైన వారు. ఈ ఎన్నిక పులివెందులకు, చంద్రబాబు నీచత్వానికి మధ్య పోటీ.
ఏదో విధంగా జగన్‌కు అవమానం చేయాలని చంద్రబాబు ఆడుతున్న నీచ క్రీడ ఇది. అయినా పులివెందులే గెలుస్తుంది. పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేయాలి. అప్పుడే రేషన్ డీలర్లపై వేదింపులు ప్రారంభం అయ్యాయి. కాంట్రాక్టర్లకు బిల్లుల ఏర చూపుతున్నారు. నిజంగా మీది మంచి పాలన అయితే ప్రజల్లోకి వెళ్ళి చెప్పండి. మీరు చేసింది శూన్యం కాబట్టి ధనం, పోలీసులను నమ్ముకుని పోటీకి దిగారు. మీరెన్ని చేసినా మేము శ్వాస వదిలే వరకు వైఎస్సార్‌సీపీ జెండా వీడేది లేదు' అని పేర్కొన్నారు.

# రైతులకు దక్కని న్యాయం..




**పెన్ పవర్, ఆగస్ట్ 4**ఒకవైపు ఎరువుల కొరత.. మరోవైపు లభించని గిట్టుబాటు ధర.. ఇంకోవైపు అందని ఆర్థిక సహాయం.. ఇలా అన్ని వైపులా రైతాంగం నష్టపోతూనే ఉన్నారని ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ విమర్శించారు. రైతుల ను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన ఎన్డీఏ నేతలు నట్టేట ముంచారని ఆరోపించారు. జిల్లా రైతాంగానికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తలతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కు సోమవారం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.
ఈసందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. జిల్లాలో సంవత్సర కాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ, రైతులు సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కలెక్టర్ కు చెబితే ఆయనకే ఈ సమస్యలు తెలియకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టించిందనీ, రైతులు పండించిన పంటలు రోడ్డు మీద పోసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎంతో ముఖ్యమైన ఎరువులను దళారుల నుంచి బ్లాక్ లో కొనాల్సిన దుస్థితి వచ్చిందన్న ఆయన చంద్రబాబు రైతులను నట్టేట ముంచుతున్నాడన్నారు. వైసీపీ చెప్పిన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, రైతుల కోసం ఎక్కడికైనా వెళ్లి పోరాడతామని హెచ్చరించారు.
ఎమ్మెల్సీ మొండితోక కరుణ్ కుమార్ మాట్లాడుతూ.. యూరియా అనేది రైతులకు ఎంత ఉపయోగమో కలెక్టర్ కి వివరించామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమి అమలు కావటం లేదన్నారు. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అందరూ గమనిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర ఇస్తామని మాట తప్పారనీ, ఏ రైతు కూడా ఆనందంగా లేరు,, గిట్టుబాటు ధర కల్పించటం లేదన్నారు. వైసీపీ హయాం లో ప్రతి రైతుకు న్యాయం జరిగిందన్న ఆయన ఈ ప్రభుత్వం రైతును దగ చేస్తుందన్నారు.
ఎంత యూరియా సప్లై చేయాలో బఫర్ స్టాక్ లేదనీ, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీరు ప్రవర్తన మార్చుకోకపోతే రైతుల తరపున పోరాటం చేస్తామన్నారు. రైతుల నుంచి ఒక్క కంప్లైంట్ రాలేదని కలెక్టర్ చెప్పటం దారుణమన్నారు. కలెక్టర్ తో కూడా ప్రభుత్వం అబద్ధాలు చెప్పేస్తుందనీ, యూరియా దళారుల ద్వారా వెళ్తుంది.. దమ్ముంటే చర్యలు తీసుకోడంటూ ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లాది విష్ణుతో పాటు పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐ టెక్నాలజీ అంటూ టీటీడీ చైర్మన్ ప్రచార ఆర్భాటం

- రెండు గంటల్లో భక్తులకు దర్శనమంటూ ఊదరగొడుతున్నారు
- అలాంటప్పుడు మూడో క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి నిర్ణయం ఎందుకు..?
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని సూటిగా ప్రశ్నించిన భూమన కరుణాకర్‌రెడ్డి
- తిరుపతిలో మీడియాకు వీడియో విడుదల చేసిన మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి




**తిరుపతి: పెన్ పవర్ ఆగస్టు 4.**తిరుమలలో ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే భక్తులకు శ్రీవారి దర్శనం అంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేస్తున్నదంతా ప్రచార ఆర్భాటమేనని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతిలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే శ్రీవారి దర్శనం అంటూ మాట్లాడుతున్న చైర్మన్ శ్రీవారి దర్శనం కోసం ప్రస్తుతం ఉన్న రెండు క్యూ కాంప్లెక్స్ లు సరిపోవడం లేదని మూడో క్యూ కాంప్లెక్స్‌కు పాలకమండలిలో ఎలా నిర్ణయం తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉచితంగా మాకు ఏఐ టెక్నాలజీని ఇచ్చేందుకు ముందుకు వచ్చారంటూ గూగూల్, టీసీఎస్‌కు చెందిన ప్రతినిధులకు కొండపైన గెస్ట్‌హౌస్‌లను కేటాయించడం, టీటీడీ వాహనాలను వాడుకునేందుకు అనుమతించడం, టీటీడీ సిబ్బందిని వారి కోసం కేటాయించడం ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ సంస్థల ఉద్యోగులకు టీటీడీ ఖర్చుతో వాహనాలను ఎలా అందిస్తున్నారో చెప్పాలన్నారు. తొమ్మిది నెలలుగా ఏఐ టెక్నాలజీని తీసుకువస్తున్నామంటూ ఆయన పదవీ కాలం ముగిసే వారకు ఇదే చెబుతూ కాలక్షేపం చేస్తారా అని నిలదీశారు. ప్రతిరోజూ దాదాపు లక్ష మంది భక్తులు వచ్చే టీటీడీలో భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన టీటీడీ చైర్మన్ తన ప్రచారం కోసం, పరస్పర విరుద్దమైన నిర్ణయాలను ఎలా తీసుకుంటారన్నారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగానే భక్తుల దర్శన ఏర్పాట్లు ఉండాలే కానీ, ఏఐ పేరుతో కొత్త విధానాలను ఆలయంలో ప్రవేశపెట్టడంపై హైందవధర్మ పరిరక్షకుల సలహాలను ఎక్కడా తీసుకోలేదని అన్నారు.

## రైతులకు అండగా వైయస్ఆర్‌సీపీ పోరాటం..

**మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్**



**శ్రీ సత్యసాయి జిల్లా: పెన్ పవర్ ఆగస్టు 4.** కష్టాల్లో ఉన్న రైతులకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని వైయస్ఆర్‌సీపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎరువుల (యూరియా,డిఎపి)కొరత ఉన్న నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైయస్ఆర్‌సీపీ నేతలతో కలిసి ఆమె జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాలు మేరకు, ఎరువుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు తీవ్రంగా కష్టాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాం.
వ్యవసాయాన్ని సంక్షోభంలో కూరుకు పోయేలా చేస్తున్న చంద్రబాబు అన్నదాతల ఉసురు తీస్తున్నారు, మా ప్రభుత్వం ఐదేళ్లు వైయస్సార్ రైతు భరోసా ఏటా 13500 అందించి అన్నదాతలకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. పరిస్థితులు ఇప్పుడు లేవు, లక్షణంగా కొనసాగుతున్న రైతు భరోసా పథకాన్ని ఆపిన దుర్మార్గుడు చంద్రబాబు. రెండో ఏడాది ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు దాటిపోయింది, ఇప్పుడు రెండేళ్లకు 40000 గాను ఐదు వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు, అది కూడా ఏడు లక్షల మంది అన్నదాతలకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయకుండా ఎగ్గొట్టిన పాపాత్ముడు చంద్రబాబు అన్నారు..
సబ్సిడీ ఎరువులు అందించాల్సింది పోయి, ప్రవేట్ లో కొనుకొనేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని రైతులు మండిపడుతున్నారు, ఒక పక్క ప్రభుత్వం ఇవ్వకుండా మరోవైపు కాంప్లెక్స్ ఎరువుల ధరను సైతం పెంచేస్తున్నారు, ఎరువుల కంపెనీలు 100 నుంచి 255 వరకు కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచిన ప్రభుత్వం కిమ్మిన కూడా ఉంది, టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనే హామీ ఇచ్చింది, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోగా రైతులను మరిన్ని కష్టాలు గురిచేస్తోందన్నారు,
వీటితోపాటు ఏ రైతు గిట్టుబాటు ధర దొరకడం లేదు, రైతు తాను పండించిన పట్టిన రోడ్డు మీద వేయాల్సిన పరిస్థితి, మా ప్రభుత్వంలో రైతుల్ని ఆదుకున్న ధరల స్థిరీకరణ నిధిని ఎత్తివేసి రైతులు కష్టాలు పాలు చేశారన్నారు,
ఉచిత పంట బీమాను రద్దు చేశారు, గత ఏడాది ఇన్సూరెన్స్ ను చెల్లించకపోవడంతో రైతులు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడింది,
అంతేకాదు రైతులకు సున్నా వడ్డీ పథకాలు కూడా ఎత్తివేశారు, రైతులకు విత్తనం నుంచి పంట అమ్మడం వరకు అండగా ఉన్న ఆర్బికేల వ్యవస్థను పూర్తిగా నీరు గార్చేశారు, గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను ధ్వంసం చేశారన్నారు,
ఎరువులు కోసం మళ్లీ రైతులు క్యూ లైన్ లో నిడబాల్సిన పరిస్థితి నెలకొన్నాయి, రైతులకు అందుబాటులో ఎరువులు ముఖ్యంగా యూరియా దొరకపోవడంతో ఎక్కడకు వెళ్లారు రైతులు అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు,
యూరియా కేటాయింపులకు సరఫరాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొటాష్ కలిసిన కాంప్లెక్స్ సర్వ ధరలు అమాంతం పెరిగిపోయాయి, బఫర్ స్టాక్ నిర్వహణ లోపం కారణంగా యూరియా ధరలను సైతం వ్యాపారస్తులు పెంచేస్తున్నారు, యూరియా బస్తాలపై బ్లాక్ మార్కెట్లో 60 రూపాయల నుంచి 100 రూపాయలు వరకు అదనంగా డిమాండ్ చేస్తున్న పరిస్థితి నెలకొన్న అన్నారు,
కళ్ళ ముందు కనిపిస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించకుండా కక్ష సాధింపు రాజకీయాలు డైవర్షన్ రాజకీయాలే ప్రాధాన్యత ఇస్తున్నారు, రైతులు ఓవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితి కూడా కనిపించలేదు, ఈ విషయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు ఎక్కడ కనిపించట్లేదు రైతులు సమస్య పట్ల ప్రభుత్వం చాలా ఉదాసీనతతో వ్యవహరిస్తోందని కూటమి ప్రభుత్వము పై తీవ్రంగా మండిపడ్డారు..
ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ పలు మండలాల ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..